www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 12 ఏప్రిల్ 2023

5

చిత్తూరు

కలెక్టర్, జెసిలకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బదిలీపై వెళ్ళుతున్న కలెక్టర్ ఎం.హరి నారాయణన్‌ను, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లులను జిల్లా పరిషత్ ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. జిల్లాలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సేవలకు గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పి సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్, జెసిలకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్న జెడ్పి ఛైర్మెన్

నేడు ఈబీసీ నేస్తం నిధుల విడుదల

జిల్లాలో 23,668 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.35.50 కోట్లు జమ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మహిళల జీవనోపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు పెంచి ఆర్థిక సాధికారత సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు సామాజిక వర్గాల్లోని 40 నుంచి 60 సంవత్సరాల వయస్సు మధ్య గల మహిళలు ఆర్థికంగా ఎదగాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం ప్రభుత్వం ఏడాదికి వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద గుర్తించిన లబ్ధిదార్లకు రూ.15వేలు చొప్పున మూడు సంవత్సరాలకు రూ.45వేలు అందిస్తోంది.

ప్రభుత్వం అందిస్తున్న ప్రొత్సహంలో చిరువ్యాపారులు వడ్డీలకు తీసుకోకుండా స్వయం ఉపాధిని సాధించాలి. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్‌ఆర్ నేస్తం డబ్బులను పెట్టుబడిగా ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. సామాజిక, ఆర్థికంగా వెనుకబడ్డ మహిళల కోసం రూపొందిన వైఎస్‌ఆర్ ఇబిసి నేస్తం పథకం రెండో విడత నిధుల విడుదల బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదార్ల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నారు. ప్రతిలబ్ధిదారుకి రూ.15వేల రూపాయలు తమ వ్యక్తిగత ఖాతాలో జమకానుంది. మొదటి విడత వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద 2021-22లో జిల్లాలోని 21,805మంది లబ్ధిదారులకు రూ.32.71కోట్లు 25 జనవరి 2022 రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదార్ల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసింది. రెండో విడత ఈనెల 12 అంటే బుధవారం 23,668 మంది లబ్ధిదార్ల ఖాతాల్లో రూ35.50కోట్లు జమకానున్నాయి.

వైఎస్‌ఆర్ ఇబిసి నేస్తం లబ్ధిదార్ల ఖాతాల్లో రెండో విడత నగదు జమ కార్యక్రమం జిల్లాలో కలెక్టరేట్ నుండీ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కే.రోజా, నారాయణస్వామి, ఎంపిలు మిథన్‌రెడ్డి, రెడ్డప్ప, జెడ్పి ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పాల్గొనున్నారు.

నియోజకవర్గాల వారీగా ఇలా..

- జిడి.నెల్లూరు నియోజకవర్గంలో 1,473 కమ్మ, 4,240 రెడ్డి, 47 ఆర్యవైశ్య, 24 బ్రాహ్మణ, 315 క్షత్రియ, ఇతరులు 229, మొత్తం 6,328 మందికి రూ.9.49 కోట్లు.
- పూతలపట్టు నియోజకవర్గంలో 2,318 కమ్మ, 2,468 రెడ్డి, 76 ఆర్యవైశ్య, 23 బ్రాహ్మణ, 39 క్షత్రియ, 81 వెలమ, ఇతరులు 185, మొత్తం 5,190మందికి రూ.7.79 కోట్లు.
- నగరి నియోజకవర్గంలో 337 కమ్మ, 199 రెడ్డి, 80 ఆర్యవైశ్య, 25 బ్రాహ్మణ, 559 క్షత్రియ, 3 వెలమ, ఇతరులు 125, మొత్తం 1,328 మందికి రూ.1.99 కోట్లు.
- చిత్తూరు నియోజకవర్గంలో 1,025 కమ్మ, 778 రెడ్డి, 185 ఆర్యవైశ్య, 54 బ్రాహ్మణ, 1 క్షత్రియ, 1 వెలమ, ఇతరులు 202, మొత్తం 2,246 మందికి రూ.3.37 కోట్లు.
- పలమనేరు నియోజకవర్గంలో 387 కమ్మ, 2,920 రెడ్డి, 143 ఆర్యవైశ్య, 79 బ్రాహ్మణ, 101 క్షత్రియ, 19 వెలమ, ఇతరులు 147, మొత్తం 3,796 మందికి రూ.5.69 కోట్లు.
- కుప్పం నియోజకవర్గంలో 20 కమ్మ, 870 రెడ్డి, 68 ఆర్యవైశ్య, 65 బ్రాహ్మణ, 5 క్షత్రియ, 1 వెలమ, ఇతరులు 66, మొత్తం 1,095 మందికి రూ.1.64 కోట్లు.
- పుంగనూరు నియోజకవర్గంలో 763 కమ్మ, 2,362 రెడ్డి, 167 ఆర్య వైశ్య, 78 బ్రాహ్మణ, 121 క్షత్రియ, 92 వెలమ, ఇతరులు 102, మొత్తం 3,685మందికి రూ.5.53 కోట్లు లబ్ది చేకూరనుంది.

వడగాల్పుల 'భగభగ'లు

- 18-21 తేదీల్లో 50 డిగ్రీల చేరువలో..
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

గత ఏడాది, ప్రస్తుతం ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల వ్యత్యాసం

తేదీ	గత ఏడాది (2022) (గరిష్ఠం-కనిష్ఠం)		ప్రస్తుతం (2023) (గరిష్ఠం-కనిష్ఠం)	
12వ తేది	35	28	41	23
13వ తేది	35	28	41	24
14వ తేది	36	27	41	23
15వ తేది	37	28	41	24
16వ తేది	37	29	41	23
17వ తేది	36	28	43	24
18వ తేది	36	28	46	24
19వ తేది	37	27	46	25
20వ తేది	36	28	47	25
21వ తేది	36	27	45	26

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వాతావరణంలో మార్పులు ఉడుకెక్కుతున్నాయి.. భానుడు తన ప్రతాపాన్ని భగభగ చూపిస్తున్నాడు. గత ఏడాదితో పోలిస్తే ఆరేడు డిగ్రీలు పెరిగి విలవిలలాడే పరిస్థితి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో సామాన్య, మధ్యతరగతి పేద ప్రజలు బతుకుబండిని లాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎండాకలంలో ఎండలు సహజం. అయితే పచ్చదనం తగ్గిపోవడం, పర్యావరణంలో అసమానతల వల్ల వేడి భయంకరంగా ఉంటోందని వాతావరణ అధ్యయన అధికారులు చెబుతున్నారు. అభివృద్ధి పేరుతో వందల సంవత్సరాల క్రితం చెట్లను తొలగించడమూ, తొలగించిన ప్రాంతాల్లో కొత్త మొక్కలు నాటకపోవడం కారణంగా చెప్పవచ్చు. తట్టుకోలేని వేడిలోనే బతుకు జీవనం కోసం సామాన్య బతుకు వ్యథలపై పరిశోధనాత్మక కథనం మీకోసం..

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ ప్రసన్నలక్ష్మి, మెడికల్ ఆఫీసర్, మంగళం హోమియోపతి వైద్యశాల

ఎండలు అధికమవ్వడంతో చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారు తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. ఎండల తీవ్రత దృష్ట్యా యోగాలోని శీతల ప్రాణాయామం ద్వారా కూడా వడదెబ్బకు గురి కాకుండా ఉండొచ్చు. హోమియోపతిలో నెట్రమ్యూర్30 మందు ద్వారా కూడా ఎండల్లో బతుకు జీవనం సాగించే వారు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తపడొచ్చు. ముఖ్యంగా వేసవిలో కొబ్బరినీరు, పలచని మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి.

కోళ్లు చనిపోతున్నాయి

తలారి చంద్రశేఖర్, చికెన్ షాపు నిర్వాహకుడు, మంగళం.

ఎండలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కోళ్లను ఎక్కడెక్కడి నుండో తీసుకొస్తారు. ట్రాన్స్‌పోర్టులో తెల్లవారుజాములోపు వచ్చి కోళ్ళను దింపుతారు. ఈ క్రమంలో దింపుతున్న సమయంలో అంతా బాగానే ఉన్నా పొద్దెక్కేసరికి కొన్ని కోళ్లు చనిపోతున్నాయి. దీంతో నష్టం వాటిల్లుతుంది. ఇటీవల దాదాపు 10 కోళ్లు చనిపోయాయి. అధిక ఉష్ణోగ్రతలతో భయపడుతున్నాము.

చెట్లుంటే సల్లగా ఉంటుంది

నారాయణ, గృహనిర్మాణ కార్మికుడు, అన్నారావు సర్కిల్, తిరుపతి.

మా సొంతూరు నెల్లూరు. 20 ఏళ్ళకింద తిరుపతికి వచ్చాను. ఆనాటి వాతావరణ పరిస్థితులు ఇప్పుడు పరిస్థితులు చాలా తేడా ఉంది. నేను చేసే పని బండలు కోయడం. ఒక్కోసారి ఎండలోనే పనిచేయాల్సి వచ్చేది. అప్పుడనుకునే వాడ్ని చెట్లుంటే సల్లగా ఉండేదని. కాని చాలా చోట్ల చెట్లు కొట్టేస్తాండారు. ఎండల్లో పనిచేయడం, దుమ్ము నోట్లోకి పోవడంతో ఆనారోగ్యంతో రెండేళ్లు ఇంటి వద్దనే ఉన్నాను. కాని బతుకు బండి లాగడానికి ఏదో ఒక పనిచేయ్యాలి కదా.

పండ్ల ధరలు 70 శాతం పెరిగాయి

మల్లిఖార్జున, పండ్ల వ్యాపారి, తిరుపతి నగరం.

రెండు వేల సంవత్సరం నుండి పండ్లు, జ్యూస్ అమ్ముకొంటున్నాను. కాని ఆ రోజు వాతావరణానికి ఈ వాతావరణానికి చాలా తేడా ఉండి. అప్పుడు చెట్లు బాగానే ఉన్నాయి. చెట్ల కింద నీడలో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నాము. కాని నేడు జనాభా పెరిగారు. పండ్ల ధరలు నాటికి నేటికి 70 శాతం పెరిగాయి. 70 రూపాయలున్న ఆపిల్ 150, 180, 210 వరకు, దానిమ్మ గతంలో 100 రూపాయలుంటే నేడు 250కు చేరుకుంది. ఎండలున్నా జ్యూస్ వ్యాపారం సరిగా లేదు. ముందు కరెంటు బిల్లు 2 వేలు వస్తే నేడు 8 వేలు వస్తోంది. గిట్టుబాటు లేకపోయినా కుటుంబాన్ని పోషించడం కోసం బతుకు బండిని లాగుతున్నాను.

నేడు కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: డిఎస్‌సి 1998 క్యాలిఫైడ్ అభ్యర్థులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా నియమించేందుకు విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది. ఈమేరకు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో చేపట్టనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు మగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1 నుండీ 350 క్రమసంఖ్య కలిగిన అభ్యర్థులకు బుధవారం సర్టిపికెట్ల పరిశీలన, ఈనెల 13వ తేదీ 351 నుండీ 553వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

న్యాయస్థానాల్లో పోస్టులకూ...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: న్యాయస్థానాల్లో జూనియర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రాసెస్ సర్వర్లు, ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు గాను అర్హులైన అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించడం జరిగిందని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా జడ్జి భీమారావు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈనెల 10,11, 12వ తేదీల్లో జూనియర్ అసిస్టెంట్లు, 13, 15వ తేదీల్లో షీల్డ్ అసిస్టెంట్లు, ఎక్జామినరు, రికార్డు అసిస్టెంట్ 17, 18వ తేదీల్లో ప్రాసెస్ సర్వేర్లు, 19, 20, 21, 24వ తేదీల్లో ఆఫీసు సబార్డినేటర్ల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు.

ప్రత్యేక రోజుల్లో పక్కాగా పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రత్యేక రోజుల్లో నగరంలోని ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ పీసీఆర్ కూడలి, గాంధీ విగ్రహం కూడలి ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహం వద్ద చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రత్యేక రోజుల్లో నగరంలోని నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుధ్య పనులు చేయించడంతోపాటు నిర్దేశించిన ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వినాయకుడి సేవలో నాగిరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపట్ల వ్యవసాయదారులు మరింత క్షేమంగా ఉండేలా అనుగ్రహం ఇవ్వమని ఆదిదేవుడైన కాణిపాక వినాయకుని కోరుకోవడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవిఎస్.నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం కాణిపాకంలో శ్రీస్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారిని వైస్‌చైర్మన్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. వర్షాలు సకాలంలో కురవడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను రైతులందరూ పొందుతున్నారని క్షేత్రస్థాయిలోనే వ్యవసాయ సంబంధిత సమస్యలు పరిష్కారానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్రంలోనే కాకుండా ఇతర దేశాల వారు కూడా వచ్చి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఉద్యాన పంటలకు సంబంధించి డ్రిప్‌కు ఎంతగానో ప్రభుత్వం సహకరిస్తుందని, పశువులలో ఇటీవల వచ్చిన వ్యాధులకు వ్యాక్సిన్ వేయడంలో రాష్ట్రం ముందంజలో నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్‌కు స్వాగతం పలికిన వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు. రాష్ట్ర రైతు విభాగం సెక్రెటరీ త్రినాధరెడ్డి, ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక న్యాయ వైతాళికుడు జ్యోతిరావు పూలే

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమానత్వాన్ని కాంక్షించి సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. మంగళవారం చిత్తూరులో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ పూలే సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు నిరసనగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు మండుటెండల్లో పూలే దీక్ష చేస్తున్నారని ఆయనకు మద్దతుగా చిత్తూరు జిల్లాలో కూడా మండుటెండల్లో దీక్ష చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, పి.చైతన్య, దాము, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న కలెక్టర్



పూలేను స్ఫూర్తిగా తీసుకుందాం : కలెక్టర్

మహాత్మ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకుందామని కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. స్థానిక పిసిఆర్ సర్కిల్‌లోని పూలే విగ్రహానికి కలెక్టర్, జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఆముద, జెడ్‌పి వైస్‌ఛైర్‌పర్సన్ రమ్య, రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ సురేశ్, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డిలు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆయన నేర్పిన పాఠాలు, బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివద్ధికి ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు అందరం బడుగు బలహీన వర్గాల అభివద్ధికి పనిచేయాలని తెలిపారు. ఇన్‌ఛార్జి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మీ, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో పూలేకి ఘన నివాళి.. జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో మంగళవారం ఉదయం మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా కలెక్టర్ సగిలి షన్మోహన్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ రమ్యలతో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పలమనేరులో..

టిడిపి ఆధ్వర్యంలో.. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, మాజీ ఎంఎల్‌సి దొరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో.. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో చిత్తూరు పిసిఆర్ కాలేజీ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి, తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు నగరంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.గోపీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, ఎంకే వేణు, యుగంధర్‌రెడ్డి, రూట అధ్యక్షులు మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.

సోమల: మండలంలోని కందూరు గ్రామ సచివాలయంలో ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచి భాష మసూద్, పంచాయతీ కార్యదర్శి జయశంకర్ ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. వీఆర్వో శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ మౌక్తిక, మహిళా పోలీసు గౌరీ, మల్లికార్జున, క్రాంతి పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ భవన్‌లో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. సీతాపతి, మునిరామయ్య, అన్నారెడ్డి, శివారెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

వి.కోట: సమాజంలో కులవ్యవస్థ నిర్మూలనకు పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పూలే అని స్థానిక బీసీ నేతలు కొనియాడారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో, మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు సుబ్రహ్మణ్యం, గణపతి, శివరాం, బీసీ నాయకులు నాగభూషణం, విశ్వనాథ్, రామూర్తి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: నియోజకవర్గ టిడిపి కో-ఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబునాయుడు, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా మంగళవారం టీడీపీ మండల కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్, ప్రధాన కార్యదర్శి జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌ఆర్.పురం: మండలంలోని మెదవాడగ్రామంలో జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో పూలేచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పలమనేరు: మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటే గౌడ పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం, ఎంపీపీ రోజా, రూరల్ మండల అధ్యక్షులు బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో.. పట్టణంలోని సిఐటియు ఆఫీసులో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వర్, కెవిపిఎస్ డివిజన్ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో.. టిడిపి పట్టణ అధ్యక్షులు ఆర్బీసీ కుట్టి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వద్ద జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సమ సమాజ స్థాపకుడు జ్యోతిరావు పూలే అని మాజీ ఎంపీపీ సుచిత్ర అన్నారు. మంగళవారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు జరిగాయి. టిడిపి మండలాధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన గౌడ్ పాల్గొన్నారు.

నగరి: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏవో పళని ఆధర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకల్లో మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ ఇంద్రయ్య, డీఈ నరేష్, టీపీవో నీరజాక్షి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌పురంలో డిప్యూటి సిఎం ఆధ్వర్యంలో..



పలమనేరులో ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో..

టిడిపి ఆధ్వర్యంలో..



సోమలలో..

బంగారుపాళ్యంలో..

పనులు కల్పించడమే ఉపాధిహామీ లక్ష్యం

ప్రజాశక్తి-కార్వేటినగరం: అందరికీ పని కల్పించడమే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం లక్ష్యమని పీడీ గంగాభవాని అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో ద్వారా పీడీ మాట్లాడుతూ 2012 సంవత్సరంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మండలంలో అనర్హత కలిగిన వారికి ఉపాధి కల్పించడం వల్ల వలసలను నివారించ వచ్చన్నారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇచ్చిన టార్గెట్ను విధిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా నిర్మాణించిన పనులలో ఎక్కడా అవకతవకలు జరగకుండా ఉపాధి హామీ పనులు చేపట్టిన ఎంపీడీవో మోహనమురళి, ఏపీఓ జాహ్నవిని అభినందించారు. అనంతరం ఉపాధిహామీలో భాగంగా చింతతోపు ఎస్టీకాలని వద్ద స్మైపులైన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మి, ఏపీడీ శోభన్ బాబు, రాష్ట్ర పరిశీలకులు రామారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ లోకనాధనాయుడు, ఎంపీటీసీ దేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-పుంగనూరు: గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు పిల్లలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని కౌన్సిలర్ పూల త్యాగ రాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కోనేటిపాళ్యం అంగన్వాడీ సెంటర్లో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ కిట్లు, సంపూర్ణ పోష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీల ద్వారా 3 సంవత్సరాలలోపు పిల్లల పెరుగుదలకు బాలామృతం అందిస్తున్నామన్నారు. బాలామృతంలో అన్ని రకాల పోషక పదార్థాలు ఉన్నాయన్నారు. ఆకుకూరలు, పోషక పదార్థాలున్న పప్పు దినుసులు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతినెలా హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకొని అందుకు అనుగుణంగా పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంగులమ్మ, అంగన్వాడీ సిబ్బంది సునంద, పోలీసు పూజిత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన లోకేష్ను ఎంపీపీ బండి నాగరాణి మంగళవారం పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక వైసీపీ నాయకులు ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణుని రథోత్సవం

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని కెనమాకులపల్లిలో వెలిసిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వైభవంగా శ్రీ స్వామిని ఊరేగించారు. విశేష అలంకారాలతో కెనమాకులపల్లి గ్రామ పురవీధుల్లో భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యుల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా ఈ రథోత్సవ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వైసీపీ బాధ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు కె ఆర్ జె భరత్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ను ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యుల వారి బందం సన్మానించారు. కాగా ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా రాళ్ళబుదుగురు ఎస్సై డి మునిస్వామి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నారాయణాచార్యులు, రామాచార్యులు, జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బుల్లెట్ దండపాణి, కెనమాకులపల్లి సర్పంచ్ ఏవీ జయరాం, పంచాయతీ కార్యదర్శులు అశ్వత్ నారాయణ, హరీష్, ఎంపిటిసి రాజప్ప, కెనమాకులపల్లి పంచాయతీ గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సబ్సిడీతో మందులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మామిడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ధరలతో క్రిమి సంహారక మందులను పంపిణీ చేయాలని మామిడి రైతు ఆవుల శాంతమూర్తి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పూత దశకు రాకమునుపే మేలైన రకాల మందులను ప్రభుత్వం సబ్సిడీ ధరలకు అందించాలన్నారు. మందుల పిచికారికి అధికంగా ఖర్చవుతుండటంతో గత రెండు సంవత్సరములుగా మామిడి పంట దిగుబడి తగ్గుముఖం పడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన శాఖ ఆర్బికెల ద్వారా సబ్సిడీ మందులు పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

తమ్మినాయుని పల్లెలో డ్రోన్ సర్వే

ప్రజాశక్తి-సోమల: మండలంలోని తమ్మినాయుని పల్లి పంచాయతీలో మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్ ఆధ్వర్యంలో డ్రోన్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం డ్రోన్ సర్వేని నిర్వహిస్తున్నామని ఇప్పటికే మండలంలో పలు పంచాయతీలలో డ్రోన్ సర్వే ని పూర్తి చేశామన్నారు. ఇందులో భాగంగా తమ్మి నాయన పల్లి పంచాయతీలో విఆర్ఓ, సచివాలయ సిబ్బందితో కలిసి డ్రోన్ సర్వే చేశామన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించడం, రైతుల భూములకు కచ్చితమైన సర్వే నెంబర్లు, కొలతలను డ్రోన్ సర్వేతో సాధ్యమవుతుందని తెలిపారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

డిప్యూటీ సీఎం నారాయణస్వామి



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా రాష్ట్ర సీఎం జగనన్న అనేక పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని తయ్యూరు గ్రామపంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మెదవాడ ఎస్టి కాలనీ, మెదవాడ, చిన్నతయ్యూరు మర్రిపల్లి గ్రామాల్లో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి, ఎంపీపీ సరిత పర్యటించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ గంజాయిని వ్యాపార స్థానంగా మలుచుకున్న టిడిపి రాబోయే ఎన్నికల్లో ముందు ప్రభుత్వంపై విషపు జిమ్మే ప్రయత్నం చేసి దానికి టిడిపి ఎల్లో మీడియా సిద్ధంగా ఉందన్నారు. స్థానిక తయ్యూరు, మెదవాడ సర్పంచ్లు వరదమ్మ, ఉమామహేశ్వరి, జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ మణి, మాజీ జడ్పిటిసి గురువారెడ్డి, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: సదుం మండలంలోని బట్టువారిపల్లి గ్రామంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్-జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సర్పంచి ఉషారాణి, జడ్పిటిసి సోమశేఖర రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ప్రకాష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించే కార్యక్రమాన్ని చేపట్టారు.

వెదురుకుప్పం: మండలంలోని సంతబయలు గ్రామంలో స్థానిక సర్పంచ్ బోడిరెడ్డి రాజేశ్వరి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించండి

రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్, స్వచ్ఛభారత్, హరిత రాయబార్ల పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించకపోవడం బాధాకరమనిగ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. శ్రీరాములు అన్నారు. మంగళవారం ఎస్సార్ పురం మండలంలోని కార్మికులకు జీతాలు చెల్లించాలని, చిత్తూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధికారి షణ్ముఖికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛభారత్ పేరుతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు చాలా మండలాల్లో జీతాలు సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆయా మండల అభివద్ధి అధికారి జోక్యం చేసుకొని ఆయా గ్రామ సర్పంచులతో చర్చించి జీతాల సక్రమంగా చెల్లించి ప్రజాఆరోగ్యం కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, దాసరి చంద్ర, పి.రఘు, తదితరులు పాల్గొన్నారు.

వసంతోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కార్వేటినగరం: రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం వసంతోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి తోమాల, పంచాగ్రశ్రవణం వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ సమర్పణ చేపట్టారు. అనంతరం అలంకార మండపానికి స్వామి వార్లను వేంచేసి పట్టువస్త్ర, సుగంధభరిత పుష్ప మాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ప్రతిష్టించి గ్రామ వీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మోహన్, సూపరింటెండెంట్ రమేష్బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, వేదపండితులు గోపాలాచారి, టీటీడి సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నంజంపేట గ్రామ సమీపంలో గల గార్గేయ నది ఒడ్డున వెలిసిన శ్రీ గౌరీ దేవి గార్గేయ వాయు లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి యువనేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. నూతనంగా ప్రతిష్ట చేసి 40 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వామివారి ఆలయంలో కుంబాభిషేకం నిర్వహించి అనంతరం ఫల, పుష్పాదులతో అభిషేకం నిర్వహించి స్వామి వారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సుధీర్ రెడ్డికి ఆలయ అర్చకులు ప్రత్యేక హారతి ఇచ్చి ఆశీర్వదించారు. కాగా మండల పూజ కార్యక్రమంలో భాగంగా శివ భక్తులు శివకోటి కార్యక్రమాన్ని నిర్వహించారు మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకు శివనామస్మరణతో శివకోటి నిర్వహించారు. కాగా ఈ రెండు కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎంపీపీ ఝాన్సీ లక్ష్మి, సర్పంచి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

లోకేష్ను కలిసిన భాను ప్రకాష్

ప్రజాశక్తి-నగరి: అనంతపురం జిల్లాలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నగరి నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం పై చర్చించారు. అనంతరం లోకేష్తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ అన్ని వర్గాల ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు.

వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-పలమనేరు: నియోజకవర్గానికి చెందిన 10 మంది విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన త్రిచక్ర వాహనాలను మంగళవారం ఎమ్మెల్యే వెంకటే గౌడ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుమార్ రెడ్డి, మండి సుధా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రబల్లి శ్రీనివాసులు, నాయకులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లి, రామకష్టాపురం గ్రామాల పరిధిలోని రైతుల వరి, మామిడి పంటలపై సోమ వారం అర్ధరాత్రి ఏనుగుల మంద దాడి చేసి తీవ్ర పంట నష్టం కలిగించినట్టు రైతులు మంగళవారం తెలిపారు. జి.కష్ణమూర్తి, మణి, మాధవ రాజు, రామయ్య అనే రైతుల పంటలపై 7 ఏనుగులు దాడి చేసి పంటలను తొక్కి, మామిడి కొమ్మలు విరిచినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్థిక సహాయం పంపిణీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు గ్రామ పరిధిలోని తుడుం వారి పల్లి గ్రామంలోని పి రెడ్డప్ప(47) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచి భాష మసూద్, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, ఎంపి ఈశ్వరయ్య తదితరులు గ్రామానికి వెళ్లి మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సెల్ అధ్యక్షుని ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి-గుడిపల్లి: మండల తెలుగుదేశం పార్టీ బీసీ అధ్యక్షు నిగా కె.ఎస్.ఉదయ్ కుమార్ మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే నాలుగు మండలాల్లోని బీసీ సెల్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిఎం బాబు నాయుడు, ఆర్ చంద్రశేఖర్, జిఎం రాజు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బెటప్ప, ప్రకాష్, సురేష్, మూర్తి, షణ్ముఖం, బాబు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంతవరకు వైసీపీలోనే

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ప్రాణం ఉన్నంతవరకు తాము వైసీపీలో ఉంటామని ఆ ఆ పార్టీ నాయకులు దేవులపల్లి వెంకటనాగిరెడ్డి, దేవులపల్లి యర్రంరెడ్డి అన్నారు. వారు మంగళవారం స్థానిక విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఇంటికి వచ్చి మాట్లా డినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదన్నారు. అయితే కొందరు టిడిపి నాయకులు తాము టిడిపి పార్టీలో చేరుతున్నామన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం తగదన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

ప్రజాశక్తి-పెద్దపంజాణి: గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల గ్రామస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు జగనన్న మా నమ్మకం జగనన్న మా భవిష్యత్తు అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లో తిరుగుతున్నామని బొమ్మరాజుపల్లి సర్పంచ్ శారద, వైసీపీ నాయకులు అమర్నాథ్ రెడ్డి మంగళవారం అన్నారు. మండలంలోని కోగిలేరు, పెద్దపంజాణి, నాగిరెడ్డిపల్లి, రాయలపేట, శంకర్రాయలపేట తదితర గ్రామపంచాయతీలో పర్యటించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మునిరాజ, మాకయ్య పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్ పర్యటన

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ మంగళవారం రొంపిచెర్ల మండలంలో విస్తతంగా పర్యటించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి వారిని పలకరించి యోగక్షేమాలు కనుగొన్నారు. ఈ ప్రభుత్వంలో వారు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయనకు పలువురు పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.

కలెక్టర్ షన్మోహన్కు అభినందనలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: నూతన కలెక్టర్ సగిలి షన్మోహన్ను మంగళవారం చిత్తూరులో గాండ్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేలిపాటి పురుషోత్తం కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట బొమ్మయ్యపల్లె ఎంపీటీసీ కొత్తపల్లి భాస్కర్, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ జి.ఉమాపతి ఉన్నారు.

బైరెడ్డిపల్లిలో వైఎస్సార్ కంటి వెలుగు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్ర మంలో భాగంగా మండలంలోని నెల్లిపట్ల చప్పిడిపల్లి లో 120 మందికి కంటి వైద్యులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 60 సంవత్సరములు పైబడిన అవ్వ, తాతలకు కంటి పరీక్షలు నిర్వహించారు.

దేవాలయంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని శ్రీ ప్రసన్నరాళ్ల గంగమ్మ దేవాలయంలో జాతర సందర్భంగా గుడిపల్లి మండల మాజీ ఎంపీపీ మునిరాజు ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుమారు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 30 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతినెలా గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇరికిపెంటలో 104 సేవలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట గ్రామ సచివాలయంలో 104 వాహన సిబ్బంది, సోమల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో వైద్య పరీక్షల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోగు లను ఆశా కార్యకర్తలు సచివాలయం వద్దకు తీసుకువచ్చి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలను పంపిణీ చేశారు. రానున్న వేసవి కాలం దష్ట్యా ఎండలు మండే అవకాశం ఉందని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అధికంగా నీటిని తాగాలని, ఎండలో అనవసరంగా తిరగకుండా ఉండాలని ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎం మదనిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ పరిశీలన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గహాన్ని స్థానిక ఎంపిడివో సోమవారం రాత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం లేకుంటే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.

వాహనాల వేలం

ప్రజాశక్తి-నగరి: వివిధ కేసుల్లో పట్టుబడిన 12 వాహనాలకు మంగళవారం వేలం నిర్వహించారు. అడిషనల్ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ ఎస్ఈబీ ఆయిషాభేగం, సీఐ శ్రీనివాసంతి, నగరి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ సీఐ వర్ధనదేవి ఏఎస్ఐ రవి సమక్షంలో జరిగిన ఈ వేలంలో 12 వాహనాలకు గాను జీఎస్టీతో కలిపి రూ.76,700 వచ్చినట్లు సీఐ తెలిపారు. వేలంలో ఎస్సై భాను ప్రకాష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE 2ND ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.1100 of 2022

Between:
Union Bank of India,Yadamari Branch Rep by its Branch Mananger ...Plaintiff
And
Smt S.Chinnamma
S.Suresh Kumar ....Defendants

NOTICE TO DEFENDANTS

To
1.Smt S.Chinnamma, W/o K.Selvam
2.S.Suresh Kumar, S/o K.Selvam
Both are R/at Kodigutta, Madhavaram Post, Yadamari Mandal, Chittoor District

Please take notice that the above Plaintiff filed the above suit against defendants No.1 & 2. The above matter is posted to **01-05-2023** for your apperance and for objections if any, Please take notice and be present on the said date before the Hon'ble Court by 10-30 A.M to raise objections,if any either in person or through your counsel. If failed to do so the matter will be decided ex-parte in your absence.

Sd/- **D.RAJENDRA REDDY**
Advocate-Chittoor

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR
E.P.NO. 07 OF 2021
A.R.C.NO. 501 OF 2013

Between :
Shriram City Union Finance Limited, Palamaner Branch rep by its Authorised person V.Mani ......D.Hr
And:
C.Ibrahim Basha & others ...J.Dr

EP NOTICE TO THE JDR

To
C.Ibrahim Basha,
S/o Khadar Basha,
H.No.1-14/2,K.Koturu Village,
V.Kota,Chittoor District

Whereas the above name D.Hr. has filed the above EP for recovery of balance amount due under the loan transaction on the file of above named Court against you and the same pending before the above named Court for Notice to you on 03-07-2023. This is to inform you if you have got any objections you may appear before the above named Court at **10-30 A.M on 03-07-2023** either in person or through an advocate and file your objections.If you fail to do so, the matter will be decided exparte.
Hearing Date : 03-07-2023

Sri C.HARIKRISHNA,B.SC.,B.L.,
Advocate, Gandhi Road Ext,CHITTOOR

నేరాలు-ఘోరాలు

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: అక్రమంగా విక్రయానికి తరలిస్తున్న నాటు సారాను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్టు చేసినట్లు మంగళవారం ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. శ్రీనివాస్ మూర్తి కథనం మేరకు వివరాలు ఇలా... రొంపిచెర్ల మండలం, గానుగచింతకు నుంచి యల్లముందకు వెళ్ళే మార్గంలో మద్దిపట్లవారి పల్లి క్రాస్ వద్ద కె.వి పల్లి మండలం, జిల్లేడు మంద చెందిన నాగరాజ అను వ్యక్తి నాటుసారా అక్రమంగా తరలిస్తున్నారని అందిన రహస్య సమాచారం మేరకు కాపు కాసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద ఉన్న 20 లీటర్ల నాటు సారాని స్వాధీనం చేసుకొని, అతనిని అరెస్టు చేశామన్నారు. అనంతరం నిందితుడిని పీలేరు కోర్టుకు హాజరుపరచగా జడ్జి రిమాండ్కు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై కవీశ్వర్ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ఈసీలు మధు, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం పట్టివేత

ప్రజాశక్తి-పలమనేరు: వాహనంతో సహా 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు అటవీ శాఖ అధికారి కెయం నయీం ఆలీ తెలిపారు. మంగళవారం గంగవరం చెక్ పోస్ట్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా 10 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాహనంతో సహా పట్టుబడిన తమిళనాడు వేలూరు తాలూకా ఇరుప రై గ్రామానికి చెందిన రామకష్ణన్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. దాడుల్లో ఎఫ్ఎస్ఓ సుకుమార్, ఎఫ్బిఓలు రాధాకష్ణ, తిరుపతయ్య, భారతి ప్రొటెక్షన్ వాచర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి...

ప్రజాశక్తి-నగరి: గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు.. జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు, డీఎస్పీ రవి కుమార్ పర్యవేక్షణలో ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు నగరి సీఐ శ్రీనివాసంతి ఓజీ కుప్పం గ్రామంలో తన సిబ్బందితో రైడ్ చేశారు. గ్రామంలోని ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ సమీపంలో 2 కేజీల గంజాయిని ఉంచుకున్న పి.వెంకటరమణ (25), ఎం.వెంకటరమణ (20)లను అదుపులో తీసుకొని వారి వద్ద వున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ తహశీల్దార్ గుణశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండుకు పంపారు. ఈ దాడిలో సిబ్బంది బాబు, గవాస్కర్, భాగ్యరాజ్, ధనకోటి, వీఆర్వోలు ప్రభాకర్, చరణ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు రూరల్ మండలం శేషాచలపురంలో మంగళవారం మహిళ దారుణహత్య గురైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారంతో చిత్తూరు తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులను విచారించారు. చిత్తూరు డిఎస్పి శ్రీనివాస మూర్తి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మామిడి తోపులో సోమవారం రాత్రి కస్తూరి (45) హత్యకు గురైన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి శవపంచనామా కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహిళ హత్య కేసును చిత్తూరు ఈస్ట్ గంగిరెడ్డి, తాలూకా ఎస్ఐ రామకృష్ణలు దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని బట్టి మహిళను బలవంతంగా మామిడి తోపులోకి తీసుకొచ్చి హత్య చేసిన్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

'మా మద్దతు మంత్రి పెద్దిరెడ్డికే'

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రాబోవు ఎన్నికలలో మా మద్దతు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికే అని ఎన్ఎస్యుఐ జాతీయ కోఆర్డినేటర్ వసీం అక్రం అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పుంగనూరుకు చెందిన వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్ అనారోగ్యంతో ఉన్న తనను కలిశారని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్నానని చెప్పారు.

IN THE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CHITTOOR
O.S. No.1272 of 2022

Between:
1) B. Natchara Mary, W/o. M. Benediol, aged about 67 years, Christian, House-wife, residing at No.587, New Kumaran Street Extn., Lakshmipuram, Gandhi Nagar, Vellore Town & District, Tamilnadu State.
2) K. Sundari, W/o. K. Francis, aged about 65 years, Christian, House-wife, residing at D.No.4-302/1, Balaji Nagar, Greamspet, Chittoor Town & District.
3) S.R. John, S/o. S. Rayappa @ S.Rayappa Naidu, aged about 64 years, Christian, Priest, residing at D.No.4-302/1A, Balaji Nagar, Greamspet, Chittoor Town & District.
4) S.R. Alphonse Raj, S/o S.Rayappa @ S.Rayappa Naidu, Christian, aged about 51 years, R/at No.3/191A, Asthalakshmi Avenue, Parthasarathi Nagar, Manapakkam, Kancheepuram District, Tamilnadu State.
5) C. Suneetha, W/o. late R.Krishthu Raju, aged about 51 years, Christian, House-wife.
6) S.K. Leo Richard, S/o late R.Krishthu Raju, aged about 28 years, Christian.
7) S.K. Nikhil Akash, S/o late R.Krishthu Raju, aged about 26 years, Christian.
No.5 to 7 are R/at D.No.4-302/1A, Balaji Nagar, Greamspet, Chittoor Town & District.
. . . Plaintiffs
And: - NIL - . . . Defendants

NOTICE

The above mentioned plaintiffs filed the above suit to declare them as L.Rs. of the deceased S.R. Francis, S/o. S. Rayappa @ S. Rayappa Naidu for enjoying the schedule mentioned property given below. The said case is stands posted to **26-04-2023** for objections if anybody may appear at 10.30AM before the above said court either in person or through an Advocate, otherwise the matter will be decided Exparte.

SCHEDULE: Chittoor District – Chittoor Sub.District – Chittoor Mandal – Chittoor Municipal Corporation – No.71 Greamspet Village Accounts – Sy.No.151/5, C.B. Road (Gandhi Nagar), Greamspet - Seg.No.2 Residential area – Municipal Door No.4-375(New) No.4-6 1/1 (Old) the House and vacant site situated within the following:- Boundaries:- East : House of Jayamma etc., West : House of Kasthuri, North : Connon Road, South : House of Srikanta Reddy. Measuring:- East - West : 26 feet or 7.10 meters, North – South : 25½ feet or 7.76 meters, In total 663 Sq.feet or 73 2/3 Sq.yards full site in this House measuring:- East - West : 17½ feet, North – South : 8½ feet. In total 148¾ Sq. feet RCC House..

BY ORDER OF THE COURT

K.C. KISHOR KUMAR, V.SHASHIKALA,
Advocates, Chittoor.
Place :Chittoor, Date :06.04.2023